ఇద్దరు ఎస్సైలు, ఏఎస్సై బదిలీ

నారాయణగూడ పీఎస్‌లో ఎస్సైలు నరేశ్‌కుమార్, శిరీషను సత్కరించిన సీఐ చంద్ర శేఖర్

హిమాయత్‌నగర్,ఆగస్టు17: పోలీస్ విభాగంలో బదిలీల్లో భాగంగా నారాయణగూడ పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఎస్సైలతో పాటు ఒక ఏఎస్సై బదిలీ అయ్యారు. అడ్మిన్ ఎస్సైగా ఉన్న నరేశ్ కుమార్ పంజాగుట్ట పీస్‌కు బదిలీగా ఎస్సై శిరీష సీ.సీఎస్ డీడీకి, ఏఎస్సై సుభాష్‌రెడ్డి మలక్‌పేట పీఎస్‌కు బదిలీపై వెళ్లారు. శనివారం నారాయణ గూడ పీఎస్ ఆవరణంలో ఇన్‌స్పెక్టర్ యు.చంద్ర శేఖర్, డీఐ నాగార్జున, ఎస్సైలు, షపీ,వెంకటేశ్‌తో పాటు పోలీస్ సిబ్బంది వారిని శాలువతో ఘనంగా సత్కరించారు.

అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా శ్రీధర్

బండ్లగూడ,ఆగస్ట్ 17 : రాజేంద్రనగర్ జీహెచ్ ఎంసీ అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా శ్రీధర్ శనివారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన ఖాధర్ వాలి బదిలీపై ఖమ్మం జిల్లాకు వెళ్లడంతో శ్రీధర్ ఏసీపీగా బాధ్యతలను స్వీకరించారు.

అంగన్‌వాడీ కేంద్రంలో రక్షాబంధన్

బాబుల్‌రెడ్డినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకల్లో చిన్నారులు

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 17: అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల మధ్య అనురాగ బంధానికి ప్రతీక రక్షాబంధన్ అని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమార స్వామి, ఉపాధ్యక్షుడు రమేశ్‌రెడ్డి అన్నారు. రక్షాబంధన్‌ను పురస్కరించుకొని యూత్ క్లబ్ ఆధ్వర్యంలో బాబుల్‌రెడ్డినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. చిన్నారులకు రాఖీలు కట్టించి, స్వీట్లు తినిపించుకున్నారు. అదేవిధంగా ప్రతి శనివారం నిర్వహించే ప్రకృతి సంరక్షణ యాక్టివిటీని నిర్వహించారు. పిల్లలు వివిధ రకాల పూల మొక్కలను అందజేసి వివరాలను తెలియజేశారు. అంగన్‌వాడీ టీచర్లు అనిత, మాధవి, లక్ష్మి, సంగీత తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సొమ్మే కదా..పోతేపోనీ..!

నార్సింగి మున్సిపాలిటీ ఉర్దూమీడియం పాఠశాల ఎదురుగా అంతర్గత మురుగునీటి పైపులైన్ల కోసమని రోడ్డును తవ్వుతున్న సిబ్బంది

- మాకేంటి అన్నట్లుగా అధికారుల వ్యవహార శైలి
- సమన్వయం..ముందుచూపు కొరవడిన వైనం
- దాదాపు రూ.30 కోట్ల ప్రజాసొమ్ము రోడ్డు పాలు
- రోడ్లు వేసిన నెల రోజులకే తవ్వకాలు
- మనకెందుకులే కమీషన్ వస్తే చాలన్నట్లు ప్రజాప్రతినిధుల తీరు
- నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఇదీ పరిస్థితి
- ఆవేదన చెందుతున్న స్థానికులు
- నిద్రమత్తులో ఉన్నతాధికారులు

మణికొండ, ఆగస్టు 17 : అధికారుల మధ్య సమన్వయ లోపమా..? లేక నిర్లక్ష్యమా..? ప్రజధనం విషయంలో అధికారులు ఆచితూచి ఖర్చుచేయాల్సి ఉండగా అవేమి పట్టనట్లు జలమండలి, మున్సిపల్‌శాఖ అధికారుల తీరే సెపరేటు అన్నట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నార్సింగి పరిధిలో ఇటీవలే కొత్త రోడ్లువేశారు. అయితే స్థానికులు ఎంతో సంబుర పడ్డారు. కానీ ఆ సంబురం ఎక్కువ రోజులు నిలువలేదు. వేసిన సీసీ రోడ్లతో సహ అంతర్గత మురుగునీటి వ్యవస్థ కోసమంటూ ఎక్కడపడితే అక్కడ ఇష్టాను సారంగా తవ్వేశారు. దీంతో ఈ పనేదో రోడ్లువేయక ముందే ఎందుకు చేయలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కోట్లా దిరూపాయలు వెచ్చించి చేపట్టిన అభివృద్ధిపనులు మూన్నాళ్ల ముచ్చటగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల అనాలోచిత నిర్ణయాలు..

అధికారుల అనాలోచిత నిర్ణయాలతో ప్రజాధనం వృథా చేస్తున్నారని పలువురు మండి పడ్డారు. అంతర్గత పనులు చేపట్టిన తరువాతనే రోడ్లు వేయాల్సి ఉన్నా వేయకుండా రోడ్లు వేసిన తరుత తవ్వడం ఏమిటనిపలువురు ప్రశ్నిస్తున్నారు. శాఖల సమన్వయ లోపంతో నిన్న, మొన్న వేసిన రోడ్లను సైతం తాగునీటి ఔట్‌లైన్ పైపులు వేసేందుకు అంటూ తవ్వుతూ కోట్లాది రూపాయలను మట్టి పాలు చేస్తున్నారు.

అధికారుల సమన్వయలోపం..

జలమండలి, మున్సిపల్‌శాఖ అధికారులు ఒకరిపై మరొకరు ఆరోపణలు చూస్తుంటే ఇరుశాఖల ఇంజినీరింగ్ వ్యవస్థ ఏ స్థాయిలో పనిచేస్తోందో అర్థం చేసుకోవచ్చు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల వేసిన సీసీ రోడ్లతో సహ అంతర్గత మురుగునీటి వ్యవస్థ కోసమంటూ ఓ చోట...తాగునీటి పైపులైన్ల కోసమంటూ మరో చోట రోడ్ల తవ్వకాలు చేపడతున్నారు. రోడ్డు వేయాలంటే సంబంధిత శాఖల సమన్వయం చేసుకొని నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. కాని నార్సింగి మున్సిపాలిటీలో అందుకు భిన్నంగా నిధుల వెచ్చింపులు కొనసాగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజల అవసరాల కనుగుణం పనిచేయాల్సిన జలమండలి, విద్యుత్, టెలిఫోన్, మున్సిపాలిటీ శాఖలు నార్సింగి మున్సిపాలిటీలో ఎవరికీ వారే అన్నట్లుగా ప్రజాసొమ్మే కదా.. పోతేపోనీ అన్నట్లుగా ఇష్టానుసారంగా నిధులను వెచ్చించి సీసీరోడ్ల నిర్మించడం, తిరిగి వాటినే తవ్వడం..తిరిగి మళ్లీ నిధులను వెచ్చించడం రోడ్ల నిర్మించడం ఇదీ ఇక్కడ పరిస్థితి.

ప్రజాప్రతినిధుల తీరుపై స్థానికుల మండిపాటు..

ప్రజల సొమ్ము వృథా చేయడంపై ప్రశ్నించాల్సిన ప్రజాప్రతినిధులు కేవలం కమీషన్ ఏజెంట్లుగా మారిపోయారని ప్రజల మండిపడుతున్నారు. దాదాపు మున్సిపాలిటీలో రూ.30 కోట్లకు పైగా నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను తవ్వేసినా ప్రజాప్రతినిధులు ప్రశ్నించడం లేదని తెలిపారు. వీటిలో సగానికి పైగా జలమండలిశాఖ, మున్సిపల్ ఇంజినీరింగ్‌శాఖలే తవ్వడంపై ప్రజాసొమ్మును ఏవిధంగా వెచ్చిస్తున్నారో అర్థం చేసుకోవచ్చునని అన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకే..

ప్రజల దాహార్తిని తీర్చేందుకే రోడ్ల తవ్వకాలు చేపట్టాం. ఎక్కడ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యల్లో రహదారులను తవ్వేయాల్సి వచ్చింది. మేము ముందే మున్సిపాలిటీ అధికారులకు సీసీ రోడ్లు వేయకూడదని చెప్పినా వారు మొండిగా వేశారు. ఇప్పుడు తప్పనిసరిగా తవ్వేయాల్సి వస్తున్నది.

–శ్రీ నారాయణ, డీజీఎం, జలమండలి

పాత పోలీస్‌స్టేషన్ ముందు జలమండలిశాఖ అధికారులు తవ్వేసిన సీసీ రోడ్డు

నార్సింగి ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం ముందు ఇటీవల వేసిన సీసీ రోడ్డును తవ్విన దృశ్యం

మూడు మాసాల క్రితం మున్సిపాలిటీ కార్యాలయం ముందు వేసిన సీసీ రోడ్డును తవ్వేసిన దృశ్యం

రాష్ట్రంలో మహిళలపై.. దాడులను నివారించాలి

రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను నివారించాలని రాష్ట్ర మహిళాకమిషన్ చర్‌పర్సన్ నేరెళ్ల శారదను శనివారం కలిసి విన్నవించినట్లు టీఎస్ఎస్‌వో రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ తెలిపారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను నివారించాలని కోరగా స్పందించిన ఆమె చట్ట ప్రకారం ఎవరికీ అన్యాయం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచిన్నట్లు వివరించారు. రాష్ట్ర కార్యదర్శి మీసాల వంశీ ఉన్నారు.

– శంషాబాద్ రూరల్, ఆగస్టు 17

అమన్ సెహ్రావత్‌ను కలిసిన రెజ్లింగ్ కోచ్

భారతదేశం నుంచి మల్లయుద్ధంలో అతి పిన్న వయస్కుడైన ఒలింపిక్ పతక విజేత అమన్ సెహ్రావత్‌ను శనివారం జాతీయ రెజ్లింగ్ కోచ్ క్యాతం శ్రీకాంత్‌యాదవ్ ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్యారిస్ ఒలింపిక్‌లో జరిగిన 57కేజీల విభాగ రెజ్లింగ్ పోటీలల్లో రజత పతకాన్ని సాధించిన అమన్ సెహ్రావత్ భవిష్యత్తులో మరిన్ని పతకాలను సాధించి దేశానికి వన్నె తీసుకురావాలని కోరినట్లు శ్రీకాంత్‌యాదవ్ తెలిపారు. ఇలాంటి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు చేయూతనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రెజ్లర్లు శివ, సాయిరెడ్డి, లడ్డు యాదవ్ తదితరులు సెహ్రావతకు సన్మానం చేశారు.

– మణికొండ, ఆగస్టు 17

సమగ్రంగా భూ సర్వే చేయాలి

హిమాయత్‌నగర్‌లోని రైతు భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పశ్య పద్మ

హిమాయత్‌నగర్,ఆగస్టు17: రాష్ట్రంలో సమగ్రమైన భూ సర్వే చేసి పాస్ పుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ, వ్యవసాయ రంగ నిపుణులు దొంతి నరసింహారెడ్డి, హైకోర్టు న్యాయ వాదులు వేణుగోపాల్, రాజ్‌రెడ్డి, రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన తెలంగాణ భూమి హక్కుల రికార్డు బిల్లు –2024 అనే అంశంపై శనివారం హిమాయత్ నగర్‌లోని వై.వి. కృష్ణారావు రైతు భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల భూములకు చట్టబద్ధంగా పూర్తి రక్షణ కల్పించే విధంగా భూమి హక్కుల రికార్డు బిల్లు ఉండాలన్నారు. కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను అమలు చేయాలన్నారు. గ్రామాస్థాయిలో ఉండే భూ సమస్యలను గ్రామ రెవెన్యూ సదస్సులు పెట్టి అందులో బహిర్గతం చేసి భూముల వివరాలను ప్రజలకు తెలియ జేప్పాలని కోరారు. గ్రామాల వారీగా రికార్డులను తయారు చేసి, రికార్డులను డిజిటలైజ్ చేయాలన్నారు. వ్యవసాయ రంగ సామాజిక కార్యకర్త సాధిక్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభు లింగం, నాయకులు బండ రాజిరెడ్డి, సాముల వెంకట్‌రెడ్డి, శివుడు, వజ్రాల అరుణ, కొండా రెడ్డి, పోటు స్వరూప, ప్రసన్న పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే నైపుణ్య శక్తిని పెంచుకోవాలి

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న కౌశల్ వికాస యోజన సలహాదారు సుబ్రమణియన్ రామదొరై

బండ్లగూడ, ఆగస్ట్ 17: చిన్నారులు విద్యార్థి దశ నుంచే నైపుణ్య శక్తిని పెంచుకునేందుకు శ్రమించడం ద్వారా నూతన అవిష్కరణలకు దారి తీస్తుందని పద్మభూషణ్ అవార్డు గ్రహీత, భారత ప్రభుత్వ ప్రధానమంత్రి కౌసిల్ యోజన సలహాదారు సుబ్రమణియన్ రామదొరై అన్నారు. శనివారం ఆయన బండ్లగూడ జాగీర్ మున్సిపల కార్పొరేషన్ పరిధిలోని విద్యారణ్య అవాస విద్యాలయంతో పాటు విద్యారణ్య ఇంటర్నేషనల్ స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పతకమూరి శ్రీనివాసరావు, విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర కోశాధికారి పసర్థి మల్లయ్య, విద్యారణ్య ఆవాస విద్యాలయం కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్, ఆవాస విద్యాలయం అధ్యక్షులు గోకరి అర్జున్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో అభివృద్ధి కుంటుపడింది

కాటేదాన్‌లో నిర్వహించిన సమావేంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 17: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంకా అభివృద్ధి కుంటుపడిందని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు అడికె జనార్దన్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి దేవులపల్లి అశోక్‌గౌడ్‌తో కలిసి కార్పొరేటర్ హాజరై మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. అదే విధంగా జీహెచ్ ఎంసీ నిధులు మంజూరు చేయకపోవడంతో అభివృద్ధి పనులు జరగడం లేదని అన్నారు. జిల్లా ఆఫీసు కార్యదర్శి నవారు మురళీధర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు సి.బుచ్చిరెడ్డి, ఐటీ సెల్ కన్వీనర్ సి.హెచ్.వెంకటరమణ, ఓబీసీ మోర్చా కోశాధికారి సంతోష్‌గౌడ్, బి.నర్సింహ, టి.చిన్న, శ్రీకాంత్‌రెడ్డి, నారోత్తంరెడ్డి, బాబు, గోపపాలత్, శ్రావణ్, మోహన్, మజహర్, కిశోర్, ప్రభుదాస్, రామరావు, సచిన్, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మి, అంజమ్మ, లలిత, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు యువకులపై దాడి

ఖైరతాబాద్, ఆగస్టు 17 : ఇద్దరు యువకులపై గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... పంజాగుట్టలోని కాంతిశిఖర అపార్ట్‌మెంట్ వద్దగల సతీశ్ సానిటరీ స్టోర్స్‌లో రుషికేష్ గౌడ్ (20), వినయ్ (18) హెల్పర్లుగా పనిచేస్తున్నారు. రాత్రి ఇంటికి వెళ్తున నక్రమంలో జాఫర్‌అలీబాగ్‌లోని షాపునకు సంబంధించిన స్టోర్స్‌కు వెళ్లగా, కొందరు అక్కడ కారును అడ్డపెట్టుకొని ఉన్నారు. దీంతో వారిని నిలదీయగా ఇద్దరు యువకులపై దాడి చేసి తీవ్రంగా కొట్టారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైద్యురాలికి 'ఆహా' సంతాపం

ఖైరతాబాద్, ఆగస్టు 17 : కోల్‌కత్తాలో మృగాల చేతిలో హత్యకు గురైన ఆర్‌జీకేఆర్ మెడికల్ కాలేజ్‌కు చెందిన ట్రైనీ వైద్యురాలి మృతికి అసోసియేషన్ ఆఫ్ హెల్త్ అండ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ సంతాపం ప్రకటించింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మార్త రమేశ్ మాట్లాడుతూ వైద్యురాలిపై జరిగిన ఈ ఆకృత్యం యావత్ వైద్య సమాజానికి విషాదకరమైన ఘటన అన్నారు. ఐఎంఏ, నిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్, ఇతర వైద్య, నర్సింగ్ అసోసియేషన్ల నిరసన కార్యక్రమాలకు సంఘీభావం తెలిపారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలంటే దేశ వ్యాప్తంగా మెడికోలందరికీ సమగ్ర భద్రతా చర్యలను ప్రభుత్వం అమలు చేయాలన్నారు. వైద్యులను ఇలాంటి సంఘటనల నుంచి రక్షించపబడడానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అసోసియేషన్ తరపున కృషి చేస్తామన్నారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ మసూద్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సి. సురేందర్ కుమార్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ వెల్తుర్తి శ్రీనివాస్, కోశాధికారి విజయ, ముఖ్య సలహాదారులు డాక్టర్ పి. సత్యనారాయణ, డాక్టర్ కేటీ రెడ్డి పాల్గొన్నారు.

అకారణంగా విధుల్లోంచి తొలగించారు

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 17: కార్మికులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విధుల్లోంచి తొలగించి అన్యాయం చేస్తున్నారని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రమముఆర్ అన్నారు. త్రివికోశారదా ఎంటర్ప్రైజెస్ ఆటోకు సంబంధించిన చార్జింగ్ పాయింట్‌లో సంవత్సరం కాలం నుంచి పని చేస్తున్న వెంకటయ్య, సాయితేజ్ అనే కార్మికులను ఈ నెల 1వ తేదీ నుంచి ఆకస్మాత్తుగా విధుల్లో నుంచి తొలగించారన్నారు. తమ ఉద్యోగం తమకు ఇప్పించాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా డిస్ట్రిక్ట్ లేబర్ కమిషనర్ డీసీఎల్ శ్యాంసుందర్‌కు విన్నవించామన్నారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి..

నిమ్స్ దవాఖాన ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటిస్తున్న వైద్యులు

- రెండో రోజు అట్టుడికిన నిరసనలు
- ర్యాలీ జరుగుతుండగా వచ్చి వెనక నుంచి వెళ్లిపోయిన మంత్రి?

ఖైరతాబాద్, ఆగస్టు 17 : కోల్‌కత్తాలో మహిళా వైద్యురాలిపై జరిగిన లైంగిక దాడి, హత్యను ఖండిస్తూ నిమ్స్ దవాఖానలో రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్, పారామెడికల్, నిమ్స్ నర్సింగ్ అసోసియేషన్ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన నిరసన ప్రదర్శన రెండో రోజు కొనసాగింది. శనివారం నిమ్స్ ఫ్యాకల్టీ అసోసియేషన్, ఫీజియోథెరపి విభాగాలు సైతం భాగస్వామ్యం వహించగా, వివిధ విభాగాధిపతులు, వైద్యులు, సిబ్బంది వందలాదిగా ప్రదర్శన నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ ప్రదర్శన కొనసాగగా, రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ యాంటి ర్యాగింగ్ క్యాపేయిన్ నిర్వహించారు. సాయంత్రం కొవ్వొత్తులతో మృతురాలికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ గంగాధర్, లీజా రాజశేఖర్, రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ రాజ్‌కిరణ్ ఇమ్మడి, డాక్టర్ షాహీర్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ దివ్య, డాక్టర్ సౌమ్య, నర్సెస్ తదితరులు పాల్గొన్నారు.

వెనక్కి తిరిగి వెళ్లిన మంత్రి..?

నిమ్స్ ఎమర్జెన్సీ విభాగంలో ఓ రోగిని పరామర్శించేందుకు మంత్రి శ్రీధర్ బాబు తన కాన్వాయిత్‌తో నిమ్స్‌కు వచ్చాడు. అదే సమయంలో నిమ్స్ వైద్య బృందాలు వందలాదిగా నినాదాలు చేస్తూ ఎదురు రావడంతో సదరు మంత్రి వారికి సంఘీభావం చెప్పకుండానే వెనక్కి తిరిగి వెళ్లినట్లు తెలిసింది. ఓ మంత్రి స్థానంలో ఉండి నిమ్స్ దవాఖానలో లైంగిక దాడికి గురైన బాధితురాలికి న్యాయం చేయాలని నిరసన తెలుపుతున్న వైద్యులకు సంఘీభావం చెప్పకుండా వెళ్లిపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సంఘీభావం తెలిపిన నటుడు సుమన్..

వైద్యులు చేస్తున్న ఆందోళనకు సినీ నటుడు సుమన్ సంఘీభావం తెలిపారు. వైద్య పరీక్షల కోసం నిమ్స్ దవాఖానకు వచ్చిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

శంషాబాద్‌లో ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు

సిటీసెంటర్ స్టార్ ఆస్పత్రి ఆధ్వర్యంలో.. వైద్యులు

అత్తాపూర్ జాయ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీలో డాక్టర్లు, స్టాఫ్ నర్సులు తదితరులు

ఎర్రగడ్డ ప్రభుత్వ ఛాతిదవాఖానలో.. వైద్యులు, సిబ్బంది

ఎర్రగడ్డ లో ఆయుర్వేద వైద్య కళాశాల ఆధ్వర్యంలో..

హిమాయత్‌నగర్‌లో నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలవుతున్నా మహిళలకు రక్షణ లేకుండా పోవడం బాధాకరమన్నారు. ప్రాణాలు తీసిన వారికి మరణ శిక్ష వేస్తే నేరాలు తగ్గుతాయన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి..

హిమాయత్‌నగర్ : కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై లైంగిక దాడి చేసి హత్యకు పాల్పడిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని సీపీఐ నగర కార్యదర్శి ఎస్.ఛాయాదేవి ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనను సీబీఐ చే విచారణ చేసి, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శనివారం హిమాయత్‌నగర్‌లో నిరసన కవాతు నిర్వహించారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం,సీపీఐ నగర సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, బి.స్టాలిన్, నాయకులు పడాల నళిని, ఎన్.శ్రీకాంత్, కంపల్లి శ్రీనివాస్, కొంరెల్లి బాబు పాల్గొన్నారు.

శంషాబాద్ రూరల్ దేశవ్యాప్తంగా మహిళలు, అమ్మాయిలపై జరుగుతున్న దాడులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని డిమాండ్ చేస్తూ శనివారం శంషాబాద్ పట్టణంలో ఆల్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళనకు దిగారు. ఇటీవల దేశంలోని కోల్‌కొత్త, హైదరాబాద్‌తో పాటు వివిధ రాష్ట్రాలలో అమ్మాయిలు, బాలికలపై జరుగుతున్న దాడులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వారికి అండగా ఉండాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీవీపీ, ఎస్ఎఫ్ఐ,ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘాల నాయకులతో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జాయ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో..

మైలార్‌దేవ్‌పల్లి : కోల్‌కత్తలోని మెడికల్ కాలేజీలో మహిళా వైద్యురాలిని కిరాతకంగా హతమార్చిన నేరగాళ్లను కఠినంగా శిక్షించాలని అత్తాపూర్‌లోని జాయ్ ఆసుపత్రి వైద్య బృందం డిమాండ్ చేసింది. శుక్రవారం ఉదయం ఆసుపత్రి డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, రోడ్డుపై ప్లకార్డులు చేతపట్టి నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ల బృందం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విధులు బహిష్కరణ ..

వెంగళరావునగర్ : కోల్‌కత్తా ఘటనను నిరసిస్తూ శనివారం ఎర్రగడ్డలోని డాక్టర్ బి.ఆర్.కె.ఆర్. ఆయుర్వేద వైద్య కళాశాల, దవాఖాన విద్యార్థులు, సిబ్బంది తమ విధుల్ని బహిష్కరించి ర్యాలీ నిర్వహించారు.

ఛాతి దవాఖానలో..

ఎర్రగడ్డ ప్రభుత్వ ఛాతి దవాఖానలో వైద్యులు, సిబ్బంది నిరసన ప్రదర్శన నిర్వహించారు. వైద్యులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి

హిమాయత్‌నగర్,ఆగస్టు 17: రాష్ట్ర వ్యాప్తంగా అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి, సామాజిక భద్రత కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హిమాయత్‌నగర్ లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ శాఖల్లోని వివిధ రంగాల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేసే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికుల సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతుండటం వల్ల సమస్యలు అనేకమయ్యాయని, వాటిని పరిష్కారం చేసే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేత నాలు పెంచాలని డిమాండ్ చేశారు.

Surname Declaration
Date: 18-08-2024
This is to inform to one and all the general public that my client Mr. Mohd Zakir Ahmed S/o. Mohd Sayeed Ahmed R/o. H.No. 20-145/A, R.B. Nagar, Shamshabad Village, Municipality & Mandal, R.R. District do hereby declares that as per study certificates and Adhar Card my clients surname is recorded as MOHD but in the Passport No. T0804785 my clients surname is recorded as MOHAMMED therefore